# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 332 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 29 జూలై 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## హైడ్రాపై కావాలనే
# తప్పుడు ప్రచారాలు




### హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..

### ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది

### కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం

### కావాలనే సోషల్ మీడియాతో దుష్ప్రచారాలు

### ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, జులై 28 (నమస్తే ఉదయం)**

హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట,బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు.ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై సమీక్షిస్తామని చెప్పారు. కబ్జాకోరులు ఫేక్ ..మిగతా 2లో



## 11,56,915 ఇండ్లను కేటాయించండి

### స్థానిక అవసరాలకు తగినట్లు వీబీ జీ రామ్ జీలోపనులు చేర్చండి...

### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, జులై 28 (నమస్తే ఉదయం)**

తెలంగాణకు ప్రధానమంత్రిఆవాస్ యోజన-గ్రామీణ్ కింద 11,56,915 ఇండ్లను కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాతపేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కృషి భవన్ లో ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి మంగళవారంసమావేశమయ్యారు. ఈ సందర్భంగాఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వివరించారు. గత ప్రభుత్వం వినియోగించుకోకపోవడంతో రాష్ట్రంలో గతపదేళ్లుపేదలు సొంత ఇళ్లు నిర్మించుకోకపోవడంతో, ఇప్పుడు తీవ్ర డిమాండ్ నెలకొందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించిన ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినసర్వేలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు సీఎం తెలిపారు. సాధ్యమైనంతత్వరగా ..మిగతా 2లో



### పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే
# బీఆర్ఎస్ మద్దతు

2

### గతంలో జరిగిన తప్పలపై వివరణ ఇవ్వాల్సిందే

### మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు

### అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం

### మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# భూ వివాదాల్లేని తెలంగాణను నిర్మిద్దాం



### నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

### గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలి

### రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

**హైదరాబాద్, జులై 28 (నమస్తే ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల ..మిగతా 2లో

### లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు..
# పది కోట్ల జరిమానా

### యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్

### గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు

### లోక్‌సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్



**న్యూఢిల్లీ, జులై 28 (నమస్తే ఉదయం)**

భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఎ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు ..మిగతా 2లో



### పేపర్ లీక్ కారకులను
# కఠినంగా శిక్షించాలి

### అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య

### గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి

### కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు

### ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, జులై 28 (నమస్తే ఉదయం)**

ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి ..మిగతా 2లో



### హైదరాబాద్ పోలీసుల అదుపులో
## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

### మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో కేసు నమోదు

### మిర్యాలగూడ వద్ద ట్రేస్ చేసి అత్తాపూర్ స్టేషన్‌కు తరలింపు

### ఆరోపణలు అవాస్తవమన్న ఉదయ్ రెడ్డి.. విచారణకు సహకరిస్తానని వెల్లడి

# భూ వివాదాల్లేని తెలంగాణను నిర్మిద్దాం



మొదటి పేజీ తరువాయి...

చొపన ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మే-రకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినపడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చేందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు

# పేపర్ లీక్ కారకులను కఠినంగా శిక్షించాలి

మొదటి పేజీ తరువాయి...

శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉ ంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉ ందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు.

యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉ పాధి పనులవిషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరి శీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



# లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు.. పది కోట్ల జరిమానా

మొదటి పేజీ తరువాయి...

పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్‌లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ,



తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి అవగాహనయే శ్రీరామరక్ష..

### ప్రపంచ హెపటైటిస్ డే సదస్సులో డాక్టర్ ఎం. విజయ్ కుమార్

### హుడా ట్రేడ్ సెంటర్‌లో కిమ్స్ కొండాపూర్, ఫ్రెండ్స్ & సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో సదస్సు

### ఉచిత ఎల్.ఎఫ్.టి పరీక్షలు నిర్వహణ

**శేరిలింగంపల్లి : జూలై 28, (నమస్తే ఉదయం)**

కాలేయ ఆరోగ్య పరిరక్షణ జీవనశైలి మార్పులపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవడమే హెపటైటిస్ నిర్మూలనకు ప్రధాన మార్గమని ప్రముఖ మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, హెపటాలజిస్ట్ డాక్టర్ ఎం. విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ హెపటైటిస్ డే సందర్భంగా హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటిజన్స్ భవనంలో కిమ్స్ హాస్పిటల్ (కొండాపూర్) సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం. విజయ్ కుమార్ మాట్లాడుతూ హెపటైటిస్ అనేది కాలేయ వాపుకు సంబంధించిన వ్యాధి అని తెలిపారు. ఇది వైరస్ ల ద్వారా తప్పుడు జీవనశైలి వల్ల వస్తుందని వివరించారు. ముఖ్యంగా ఏ, బీ, సీ, డీ, ఈ అనే ఐదు రకాల వైరస్ ల వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని, దీనివల్ల లక్షలాది మంది ఆరోగ్యపరంగానే కాక ఆర్థికంగానూ నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి వైరల్ హెపటైటిస్‌ను ప్రజారోగ్య ముప్పు జాబితా నుండి పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెపటైటిస్ వైరస్‌ను కనుగొని, దానికి టీకాను అభివృద్ధి చేసిన నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ బరూచ్ బ్లంబర్గ్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జూలై 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ముఖ్య అతిథి డాక్టర్ విజయ్ కుమార్..

**లక్షణాలు నివారణ మార్గాలు**

కామెర్లు, కడుపులో కుడివైపున తేలికపాటి నొప్పి, వికారం, ఆకలి మందగించడం, తీవ్రమైన అలసట, మూత్రం మలం రంగు మారడం, కీళ్ల నొప్పులు, చర్మం దురదలు, జ్వరం వంటివి హెపటైటిస్ ప్రధాన లక్షణాలని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. సరైన సమయానికి గుర్తించకపోతే ఇది కాలేయ క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందన్నారు.

కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం, వ్యాధిగ్రస్తులకు వాడిన సిరంజీలను తిరిగి వాడటం, అసురక్షిత రక్తమార్పిడి ద్వారా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. అలాగే మద్యం, ధూమపానం, మాదకద్రవ్యాలు, కొవ్వు కల్తీ నూనెలు కలిగిన ప్రాసెస్డ్ ఆహారాలు తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ కాలేయ వాపు సమస్యలు వస్తాయన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, రోజువారీ వ్యాయామం, యోగా, తాజా ఆకుకూరలు, పండ్లు, పీచు పదార్థాలు మరియు డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ద్వారా కాలేయాన్ని ఆరోగ్యంగా కాపాడుకోవచ్చని సూచించారు.

**ఉచితంగా లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు**

కార్యక్రమం అనంతరం హాజరైన ప్రతినిధులకు, సీనియర్ సిటిజన్లకు ఉచితంగా లివర్ ఫంక్షన్ టెస్ట్ (ఎల్ఎఫ్టి) పరీక్షలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు జయంత్ కుమార్, నరసింహారావు, వేణుమోహన్, జి.వి. రావు, చంద్రశేఖర్, తోపాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అమ్మయ్య చౌదరి, జి.వి. రావు, జాకీర్ హుస్సేన్, వెంకట్ బంగారు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# 11,56,915 ఇండ్లను కేటాయించండి

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణకు ఇళ్లు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. "నినోనేపథ్యంలోవికసిత్భారత్గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)లో (వీబీ జీ రామ్ జీ) అదనపు పనులు చేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పనులు లేనందున ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలకు జీవనోపాధులు మెరుగు పర్చేందుకు, పంటల వైవిధ్యీకరణ ప్రోత్సాహానికి అదనపుపనులనుచట్టంలోచేర్చాలని సీఎం కోరారు.రైతులు తమ భూముల్లో కూరగాయలపందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల అభివృద్ధి, మల్బరీ తోటల సాగు, పట్టు పురుగుల పెంపకం షెడ్లు, ఇళ్ల సమీపంలో ఆకు కూరలు, కూరగాయలతోటలు, వెదురు వనాలు పెంచుకునే పనులనువీబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రి చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండ ప్రాంతాలతో పాటు కొండ వాలుల్లో నీటి నిల్వ చేసుకునే కందకాలు, ఇప్పటికే ఉన్న ప్లాంటేషన్లు, పండ్ల తోటల్లో తేమ రక్షణకుకందకాల నిర్మాణం, వరదలు, ఇసుక మేటలతోదెబ్బతిన్న భూముల పునరుద్ధరణకు అవసరమైన పనులు వీబీ జీ రామ్ జీలోచేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఉపాధి హామీ పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణ సమయంలో90 రోజుల వరకు పనులు చేసే అవకాశం

ఉండేదని సీఎం తెలిపారు. వీబీ జీ రామ్ జీ లోనూ అందుకు అనుమతి ఇప్పించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి కోరారు. స్థానిక అవసరాలకుతగినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే ఇతర పనులను విబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ÷ఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేంనరేందర్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, సురేష్ షెట్కార్, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ ఉన్నారు.




# హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి...

పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా సిబ్బంది విధి. బతుకమ్మకుంటను కబ్జా చేస్తే రక్షించారు.. దానిపై కోర్టుకెళ్లారు. బతుకమ్మకుంటలో బీఆర్ఎస్ నేత 10 ఎకరాలు కబ్జా చేశాడు. కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆ నేత పూల వర్షం కురిపించాడు. కబ్జాదారులను కాపాడేందుకు డబ్బు ఖర్చు చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. హైడ్రాపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

**హైదరాబాద్, జులై 28 (నమస్తే ఉదయం)**

మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో ఆయన్ను గుర్తించిన పోలీసులు, అనంతరం హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్ శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. శిక్షణ సమయంలో ఉదయ్ కృష్ణారెడ్డి తనను లైంగికంగా వేధించాడని, దాడికి పాల్పడటంతో పాటు వెంబడించి బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తెలియకుండా ప్రైవేట్ వీడియోలు తీసి, వాటిని తన భర్తకు పంపి బ్లాక్ మెయిల్ చేశారని కూడా ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద లైంగిక వేధింపులు, దాడి, వెంబడించడం, అక్రమ నిర్బంధం, క్రిమినల్ బెదిరింపులతో పాటు ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ కొనసాగుతోంది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఉదయ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు మధ్యంతర రక్షణ కల్పించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. మరోవైపు, తాను పరారీలో లేనని, అనారోగ్యంతో ఉన్న తన నానమ్మను చూసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఊళ్లపాలెం గ్రామానికి వెళ్లానని ఉదయ్ రెడ్డి మీడియాకు తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని, విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో నమోదైన సెక్షన్లు, లభ్యమైన ఆధారాల ప్రకారం పారదర్శకంగా దర్యాప్తు జరుపుతామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. అన్ని కోణాల్లోనూ విచారణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కాగా, అంతర్గత విచారణలో ప్రాథమికంగా తప్పు తేలడంతో జాతీయ పోలీస్ అకాడమీ ఇప్పటికే ఉదయ్ కృష్ణారెడ్డిని శిక్షణ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

# తల్లిదండ్రులు మందలించారని, ఇండ్లు వదిలి డిల్లీ పారిపోతున్న ముగ్గురు బాలిక గుర్తింపు, తల్లిదండ్రులకు అప్పగింత

**బుద్వేల్, జూలై 28 (నమస్తే ఉదయం)**

తల్లిదండ్రులు మందలిస్తున్నారని, వేర్వేరు కుటుంబాలకు చెందిన ముగ్గురు మైనర్ బాలిక లు ఇంట్లో చెప్పకుండ రైలెక్కి డిల్లీ వెళుతుండగా, సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు వారిని గుర్తించి మధ్యప్రదేశ్ లోని బీనా రైల్వే స్టేషన్ వద్ద 24 గంటల లోపు పట్టుకున్నారు. ఈ సంఘటన గురించి రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ మంగళవారం మద్యాహ్నం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్, మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి తో కలసి వివరాలను వెల్లడించారు. ఏడు సం వత్సరాల క్రితం ఈశాన్య రాష్ట్రాల నుంచి బ్రతుకుదెరువు కోసం వచ్చిన మూడు కుటుంబాలు కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆ కుటుంబాలకు చెందిన ఓ బాలిక 10వ తరగతి చదువుతుండగా, మరో ఇద్దరు 7వ తరగతి చదువుతున్నారు. వీరి వయస్సు 12,13,14 సంవత్సరాలు ఉంటు ంది. వీరి ఇళ్లలలో తల్లిదండ్రులు తరచు మందలిస్తుండటంతో ఇంట్లో నుంచి పారిపోదామనుకుని పథకం వేసుకున్నారు. ఓ బాలిక ఇంట్లో నుంచి రూ. 5వేలు తీసుకుని ముగ్గురు కలసి ఈ నెల 24న ఢిల్లీ వెళదామని రైలు ఎక్కి బయలు దేరారు. అందులో ఓ బాలిక తన వెంట సెల్ ఫోన్ తీసుకుని వెళ్ళింది 24వ తేదీన బాలికల కోసం వెతికిన తల్లిదండ్రులకు వారి ఆచూకి తెలియకపోవడంతో 25వ తేదీన ఉదయం 11 గంటలకు మైలార్దేవుపల్లి పోలీసులకు తమ కూతుళ్లు కనిపించడం లేదని ముగ్గురు బాలికల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్ ల దృష్టికి తీసుకువెళ్లారు. స్థానికంగా ఉన్న సీసీ ఫుటేజీ లను పరిశీలించారు.



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్

ఓ బాలిక తన వెంట సెల్ ఫోన్ ను తీసుకువెళ్లడం, ఇన్ స్టా గ్రామ్ ను వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మొబైల్ నెంబర్ ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆ ముగ్గురు బాలికలు దక్షిణ్ ఎక్స్ ప్రెస్ రైలు లో ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. ఈ సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించడంతో మధ్యప్రదేశ్ లోని బీనా రేల్వే స్టేషన్ వద్ద రైలు ను తనిఖీలు చేసిన రైల్వే పోలీసులకు తప్పిపోయియిన బాలికల ఆచూకి తెలిసింది. అనంతరం రైల్వే పోలీసులు మైలార్దేవుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. మైలార్దేవుపల్లి పోలీసులు వాహనంలో బీనా రైల్వే స్టేషన్ కు వెళ్లి తప్పిపోరు న ముగ్గురు బాలికలను మైలార్దేవుపల్లి కి తీసుకువచ్చారు.

**పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలి: డీసీపీ ఎస్ శ్రీనివాస్**

తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలని రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. పిల్లల మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. వారి సమస్యలను విని ఓర్పుతో పరిష్కరించాలన్నారు. పిల్లల ఆన్లైన్ కార్యకలాపాలపై తగిన పర్యవేక్షణ చూపాలన్నారు. ఏదైన సమస్య వచ్చినప్పుడు ఇంటి ను ంచి వెళ్లిపోకుండ కుటుంబ సభ్యుల సూచనలు, సలహాలు తీసుకునే విదంగా, లేదా విశ్వసనీయ వ్యక్తుల సహకారం తీసుకునేలా ప్రోత్సాహం అందించాలన్నారు.



రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు

# ప్రతి ఒక్కరు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి ఇచ్చే విదంగా రాజకీయ నాయకులు సహకారం అందించాలి

**బుద్వేల్, జూలై 28 (నమస్తే ఉదయం)**

మైలార్దేవుపల్లి, కాటేదాన్, లక్ష్మీగూడ, నేతాజీనగర్, వెంకటేశ్వర కాలనీ తదితర బస్తీలలో ప్రతి ఓటరు వారి ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని త్వరగా పూర్తి చేసి ఇచ్చేటట్లు రాజకీయ నాయకులు, బీఎన్ఏ లు సహకరించాలని రాజేంద్రనగర్ తహసీల్దార్, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బొమ్మ రాములు తెలిపారు. తన పరిధిలోకి వచ్చే 86 పోలింగ్ బూత్లలో ఇప్పటి వరకు 53,264 మంది ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. ఇంకా 47,714 మంది ఓటర్లకు సంబందించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయాల్సిన అవసరం ఉ ం దన్నారు. ఇదే విషయమై మంగళవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో కలసి ఆయన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎస్ వెం కటేశ్, శీలం తిరుపతిరెడ్డి, ఎన్ ధనుంజయ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, కొంపల్లి జగదీశ్, వీర్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలి

## వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్,జులై28(నమస్తే ఉదయం)**

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ వారికి అందుతున్న వేతనాలు జీవన వ్యయానికి ఏమాత్రం సరిపోవడం లేదన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల కుటుంబాల పోషణ భారంగా మారిందని,ముఖ్యంగా బడుగు,బలహీన వర్గాలకు చెందిన మున్సిపల్ కార్మికుల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని తక్షణమే వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని,వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు,అశోక్,లాలప్ప,జె.వెంకటేష్,పి.వెంకటప్పతో పాటు పలువురు కార్మికులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ విజయవంతానికి బీజేపీ క్షేత్రస్థాయిలో విస్తృత సమీక్ష

**రాజేంద్రనగర్,జులై28(నమస్తే ఉదయం):**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బీజేపీ బండ్లగూడ జాగీర్ మండలంలో క్షేత్రస్థాయిలో విస్తృత సమీక్ష నిర్వహించింది.ఈ సందర్భంగా గోషామహల్ ఇన్చార్జి వై.శ్రీధర్ బూత్ స్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి పార్టీ నాయకులు,బూత్ స్థాయి ప్రతినిధుల నుంచి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ..ఓటు హక్కు పరిరక్షణ ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి అర్హత కలిగిన ఓటరికి గణన దరఖాస్తు పత్రం చేరేలా చూడడంతో పాటు,వాటిని పూర్తిచేయించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసి ప్రతి ఓటరు హక్కు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం శక్తి కేంద్రాల ఇన్చార్జిలు,బూత్ స్థాయి ప్రతినిధులు,సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,జిల్లా,రాష్ట్ర నాయకులతో సమావేశం నిర్వహించి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్షించారు.బూత్ల వారీగా పురోగతిని పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేఎంసీ బీజేపీ ప్రధాన కార్యదర్శి నిరుడు పవన్ సాయి,నీరుడు శేఖర్ ముదిరాజ్,బీజేఎంసీ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్,లంకల శ్రీధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్,దామోదర్ రెడ్డి,అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పవన్,నర్సింగ్ రావు,పీఎస్ మాల రెడ్డి,క్యాతం సందీప్,సాయినాథ్ రెడ్డి,అభినయ్,హర్ష రెడ్డి,శ్రీకాంత్,సాయి,ఉదయ్,ముఖేష్,వివేక్ యాదవ్తో పాటు పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎస్సీ (హానర్స్) హార్టికల్చర్ కోర్సులలో చేరడానికి ఆగస్టు 16లోగా దరఖాస్తు చేసుకోవాలి

## డాక్టర్ దండ రాజి రెడ్డి

**బుద్వేల్, జూలై 28 (నమస్తే ఉదయం)**



2026-27 విద్యా సంవత్సరానికి బీఎస్సీ (హానర్స్) హార్టికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీని ఆగస్టు 16కు పొడిగిం చినట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ భగవాన్ లు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ ప్రోగ్రామ్ నాలుగు సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉంటుందని, విశ్వవిద్యాలయం పరిధిలోని నాలుగు అన- ుభంధ కళశాలలో దీనిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి మొత్తం 284 సీట్లు అందుబాటు లో ఉన్నాయన్నారు. వీటిలో 230 రెగ్యులర్ సీట్లు, 54 సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు ఉ న్నాయన్నారు. రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో 90 సీట్లు, వనపరి జిల్లా మోజెర్ల లోని ఉద్యాన కళాశాలలో 80 సీట్లు, మహబూబాబాద్ జిల్లా మల్యాల్ లోని ఉద్యాన కళాశాలలో 30 సీట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేటలోని ఉద్యాన కళాశాల లో 30 సీట్లు ఉన్నాయన్నారు. అదనంగా రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో ఎన్ఆర్ఏ కోటా క్రింద 6 సీట్లు అం దుబాటు లో ఉన్నాయన్నారు. వీటిని యూనివర్శిటీ విడిగా భర్తీ చేస్తుందన్నారు. ప్రవేశం కోరుకునే అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ విధ్యాబోర్డు నిర్వహించే రెండేళ్ల ఇంటర్మీడియట్ పరీక్ష (బైపీసీ), విశ్వవిద్యాలయం గుర్తించిన ఏదైన తత్సమాన పరీక్ష లో ఉత్తీర్ణులై ఉ ండాలన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్వహించే తెలంగాణ ఈఏపీసీఈటీ -2026 ర్యాంకుల ఆధారంగా ఎంపిక ఉంటుం ధన్నారు. ఇతర వివరాలకు 8019777490 8833981354 నెంబర్లలో సంప్రదించవచ్చున్నారు.



# ఎస్ఐఆర్ పత్రాలను విధిగా ప్రతి ఓటర్ సమర్పించాలి: బిజెపి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్

**రాజేంద్రనగర్, జూలై 28(నమస్తే ఉదయం)**

ఎస్ ఐ ఆర్ పత్రాలను ప్రతి ఓటర్ విధిగా పూర్తిచేసి సమర్పించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ కోరారు. మంగళవారం స్పెషల్ ఇంటెన్స్ రివిజన్(ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ పాల్గొని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... కొత్తగా ఓటర్లు పత్రాలు తీసుకున్నవారు వాటిని రాసి మళ్ళీ మీ బి ఎల్ ఓ లకు ఇవ్వాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమరయ్య జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ జిల్లా ఆఫీస్ సెక్రటరీ విజయ్ కుమార్, జయానందరెడ్డి, కాకులారం కృష్ణ, జి రాజు, శివరాజ్ గౌడ్, మ్యాడమ్ రాము ప్రవీణ్ ,చంద్ ,అనిల్, గాయత్రి ,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ లీగల్, హుమన్ రైట్స్, ఆర్టీఐ డిపార్ట్మెంట్ కన్వీనర్ దేశాల దివ్యశ్రీ

**బుద్వేల్, జూలై 28 (నమస్తే ఉదయం):**

టీపీసీసీ లీగల్, హుమన్ రైట్స్, ఆర్టీఐ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా రాజేంద్రనగర్ ఇంద్రారెడ్డినగర్ కు చెందిన దేశాల దివ్యశ్రీ నియమితులైనారు. ఈ మేరకు ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ దేశాల దివ్యశ్రీ కి ఈ నెల 25న నియామక పత్రాన్ని అందజేశారు. దేశాల దివ్యశ్రీ మంగళవారం ఉదయం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ను మైలార్ దేవుపల్లి లోని ఆయన నివాసం లో కలసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, న్యాయవాద వృ త్తిలో ఉ న్న దేశాల దివ్యశ్రీ బాగా ప్రాక్టీసు చేయాలని ఆశీర్వదించారు. అనంతరం దివ్యశ్రీ మాట్లాడుతూ. తనకు పదవి రావడానికి కారణమైన కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

దేశాల దివ్యశ్రీ కు నియామక పత్రాన్ని అందచేసిన టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ డిపార్ట్ మెంట్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్





రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తో దేశాల దివ్యశ్రీ

# బెంగళూరు జలమండలిని సందర్శించిన జలమండలి జేఎండీ





**హైదరాబాద్, జూలై 28(నమస్తే ఉదయం)**

జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఏ ఎస్ సి ఐ) సమన్వయంతో బెంగళూరు వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ( బి డబ్ల్యు ఎస్ ఎస్ బి)ను సందర్శించారు. ఈ పర్యటనలో శుద్ధి చేసిన మురుగునీటి నిర్వహణ, పునర్వినియోగం రంగాల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా కడుబీసనహళ్లి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అమృత్ 2.0 (అమృత్ 2.0) టెక్నాలజీ సబ్ మిషన్‌లో భాగంగా పిచ్ పైలట్ ఇనిషియేటివ్ కింద విజయవంతంగా అమలు చేస్తున్న శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగ ప్రాజెక్ట పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు ప్రాంగణాన్ని సందర్శించి, పైలట్ ప్రాజెక్టులో అమలు చేస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ విధానం, శుద్ధి ప్రక్రియ, శుద్ధి చేసిన నీటి పంపిణీ, వినియోగ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే, ప్రాజెక్టును అమలు చేస్తున్న సాంకేతిక బృందంతో సమావేశమై, వ్యవస్థ అమలు, నిర్వహణ, సవాళ్లు, ఉత్తమ పద్ధతులపై సమగ్రంగా చర్చించి ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా శుద్ధి చేసిన మురుగునీటి సమర్ధ వినియోగం, స్థిరమైన నీటి వనరుల నిర్వహణ, భవిష్యత్తులో జలమండలిలో అమలు చేయదగిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై విలువైన సమాచారాన్ని సేకరించినట్లు అధికారులు తెలిపారు.

# వర్షం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**ఎండీ అశోక్ రెడ్డి**

**హైదరాబాద్, జూలై 28 (నమస్తే ఉదయం)**

కలుషిత నీరు సరఫరా అవకాశం ఉన్నందున ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పర్యవేక్షించుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్హోళ్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపైన ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిలో తగిన మోతాదులో క్లోరీన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరాపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని.. ఈ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.




# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి




## పాఠశాలల్లో 100 శాతం హాజరు సాధించేలా చర్యలు చేపట్టాలి

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి 100 శాతం డిజిటైజేషన్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 28(నమస్తే ఉదయం)**


ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటుహాజరు శాతంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం గద్వాల మండలంలోని చెనుగొనిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల ఆవరణ, తరగతి గదులు, పారిశుద్ధ్య పనులు, మౌలిక సదుపాయాలను అయన పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాలుగో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించారు. అలాగే విద్యార్థులతో మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, ఇతర మౌలిక సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యాబోధన అందించి అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజూ నిర్ణీత సమయానికి నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని, ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందించే యూనిఫాంలు, ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, చదువుపై ఆసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులతో నిరంతరం సమన్వయం కొనసాగించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా వంద శాతం డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన ఎస్ఐఆర్ పనులను పరిశీలించి, బీఎల్ఓలు, సంబంధిత అధికారులతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటైజేషన్, ఇంటింటి సర్వే పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రతి అర్హుడి వివరాలను నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి లోపాలు, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఎల్ఓలు పూర్తి బాధ్యతతో వారి నుంచి సరైన సమాచారాన్ని సేకరించి ఫారాలను పూర్తిగా నింపి వెంటనే డిజిటైజేషన్ కోసం అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సానుకూల సహకారం అందించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా బీఎల్ఓలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, బిఎల్ఓలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**వడ్డేపల్లి ,జులై 28(నమస్తే ఉదయం)**

వడ్డేపల్లిమండల పరిధిలోని కోయిల్‌దిన్నె గ్రామ పొలాల వద్ద పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి కి అందిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం పోలీస్ బృందం ఆకస్మికంగా దాడి నిర్వహించింది. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 11 మందిలో 5మందిని అదుపులోకి తీసుకున్నారు మిగతా 6 మంది పరారలో ఉన్నారు వారిపై కూడా కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుండిపేకముక్కలు, 5400నగదును 4 బైకులను 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా పేకాట, జూదం ఆడుతున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు పట్టుబడిన వారిలో బజ్జీల వెంకటరాముడు , దినకర్, సాయిరాజు, ఇమ్మానియేలు, వీరన్న , తిక్కల్ తదితరులు ఉన్నారు.




# నేడు బుద్వేల్‌లో ఉచిత వైద్య శిబిరం


**రాజేంద్రనగర్,జులై28(నమస్తే ఉదయం):**

బుద్వేల్‌లోని అరుంధతి వెల్ఫేర్ కమ్యూనిటీ హాల్ వద్ద జిమ్స్ వైద్య కళాశాల,ఆసుపత్రి ఆధ్వర్యంలో జులై 29న ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో జిమ్స్ వైద్య కళాశాల,ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేయనున్నారు. అధిక రక్తపోటు,మధుమేహం,మోకాళ్ల నొప్పులు,తిమ్మిర్లు,జ్వరం, దగ్గు,జలుబు,చిన్నారుల ఆరోగ్య సమస్యలు,మహిళల ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలకు కూడా పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను పొందాలని జిమ్స్ వైద్య కళాశాల,ఆసుపత్రి నిర్వాహకులు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు మృతి

**బుద్వేల్, జూలై 28 (నమస్తే ఉదయం)**

ఇంటి ముందు ఆడుకుంటున్న దుర్గాప్రసాద్ (5) అనే బాలునిపై కారు దూసుకెళ్లడంతో ఆ బాలుడు అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మం గళవారం సాయంత్రం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ వెనుకాల గల ప్రగతి కాలనీ లో జరిగింది. వివాహం జరిగాక 16 సంవత్సరాల తర్వాత జన్మించిన ఒక్కగానొక్క కొడుకు కారు ఢీ కొని మరణించడం తో ఆ కుటుంబం తల్లడిల్లిపోతుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి... మైలార్దేవుపల్లి ప్రగతి కాలనీలో నివాసం ఉండే సూర్యనారాయణ మేస్త్రీ పనిచేస్తాడు. ఆయనకు మం గమ్మ తో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి 16సంవత్సరాల తర్వాత బాబు జన్మించాడు. అతనికి దుర్గాప్రసాద్ అని పేరు పెట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం దుర్గా ప్రసాద్ ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. అదే సమయంలో కాలనీ కి చెందిన రాజస్థాన్ కు చెందిన మధుకుమారి కారు నడుపుతు దుర్గాప్రసాద్ పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దుర్గా ప్రసాద్ అక్కడిక్కడే మృతి చెం దాడు. బాలుని తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


దుర్గా ప్రసాద్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733